నమస్తే తెలంగాణ
హైదరాబాద్

**11th May, 2017**



# ఘనంగా బుద్ధజయంతి

బుద్ధ జయంతి సందర్భంగా పబ్లిక్ గార్డెన్స్‌లోని స్టేట్ ఆర్కియాలజీ మ్యూజియంలోని బుద్ధుని అవశేషాల వద్ద బౌద్ధ సన్యాసులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ డాక్టర్ క్రిస్టినా తదితరులు పాల్గొన్నారు.



**నమస్తే తెలంగాణ, సిటీబ్యూరో:** బుద్ధుడి 2561వ జయంతి సందర్భంగా పర్యాటక శాఖ అధికారులు, ఈశాన్య రాష్ట్రాల బౌద్ధ బిక్షువులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పబ్లిక్ గార్డెన్స్‌లోని స్టేట ఆర్కియాలజీ మ్యూజియంలో ఉన్న బుద్ధుడి అవశేషాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, క్రీడా వ్యవహా రాల శాఖ కార్యదర్శి బుర్రా వెంక టేశం, తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరె క్టర్ డాక్టర్ క్రిస్టినా జడ్ ఛంగ్తు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన బౌద్ధ బిక్షువులు హుస్సేన్ సాగర్‌లో ఉన్న బుద్ధుడి విగ్రహం వద్ద జరిగిన ప్రార్థనలో పాల్గొన్నారు.